

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

శనివారం,7 ఫిబ్రవరి 2026

8 పేజీలు


## పోలవరం పనులు సరే -
# పరిహారం మాటేంటి?





- గత ఏడాదిలోనే 2వేల కోట్లకు పైబడి చెల్లింపులు
- ఇంకా చెల్లించాలిసింది రూ.2400 కోట్లు
- కాలనీల నిర్మాణంలోను ఇంకా కుంటి నడకే !
- భూమికి భూమి ఇంకా పెండింగ్
- గత హామీలకు కార్యరూపం వచ్చేనా ?

**ఏలూరు,సూర్యప్రతినిధి :** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వచ్చే ఏడాది నాటికీ పూర్తిచేస్తాం,ప్రాజెక్టుకు సర్వంత్యాగం చేసిన నిర్వశిత కుటుంబాలాకు పూర్తి పరిహారం ఈ ఏడాది జూన్‌లోపు చెల్లించేలా జల వనరుల శాఖ నిర్ణయం.ప్రభుత్వ వర్గాలు చెబుతున్నట్టు జూన్ నాటికీ పరహారం చెల్లింపు,అలాగే ఆయా కుటుంబాలకు ఇంతకుముందు ఇచ్చిన హామీ మేరకు చెల్లింపు చేయగలరా అనే అనుమానలు లేకపోలేదు.

**ఇప్పుడేంజరగబోతుంది?–** కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రాజెక్టు పూర్తి అవుతుందనే నమ్మకం కలిగేలా పనుల్లోపురోగతి కనిపించింది. అలాగేచాన్నాళ్లుగా నిర్వాసిత కుటుంబాలకు నిలిచిపోయిన పరిహారం చెల్లింపునకు కూటమి ప్రభుత్వంచురుకైన చర్యలుతీసుకుంది.ఈ క్రమం లో గత ఏడాదిలో తొలివిడతగా దాదాపు 800కోట్ల పరిహారం సొమ్మును నిర్వాసితుల బ్యాంక్ ఖాతాలో జమ చేశారు. రెండో విడతలో గత ఏడాది నవంబర్లో మరో1200కోట్లు విడుదలచేయడమే కాకుండా నిర్వాసితులకు అందేలా చూసారు.అంటే ఒక్కయాడాది నిర్వాసితకుటుంబాలకు సుమారు 2,200కోట్ల రూపాయలు పరిహారాన్ని అందించినట్లయింది. వాస్తవానికి నిర్వాసితులు చాలాకాలంనుంచి 2017లో అప్పటి ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీ మేరకు పరిహారం విడుదల చేయాలని పదే పదే డిమాండ్ చేస్తున్నారు. ఇంతకుముందు వివాహం కాని వారికి కూడా పరిహారం చెల్లింపులులో భాగస్వాములు చేయాలని ఆది నుంచి నిర్వాసిత కుటుంబాలు డిమాండ్ చేస్తూనే వచ్చాయి.

- తరువాయి 2లో..

## ప్రజా సమస్యలు పరిష్కారానికి
# ప్రజాదర్బార్

- ప్రతి దరఖాస్తును అధికార్లు బాధ్యతతో పరిశీలించాలి : మంత్రి పార్థసారథి



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రగృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రిక్యాంపుకార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌ను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర

- తరువాయి 2లో..

## నేడు జిల్లా ఇన్చార్జి మంత్రి
# నాదెండ్ల మనోహర్ రాక



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా సమీక్షా సమావేశం జిల్లాఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ఈనెల 7వ తేదీ ఉదయం10.30ని.లకుఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో జరుగుతుంది.

- తరువాయి 2లో..

## ఈ-కెవైసి,పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- రెవిన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పట్టాదార్ పాస్ పుస్తకాలు ఈ-కెవైసి,పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి రెవిన్యూ అధికారులను హెచ్చరించారు. కలెక్టరేట్ నుండి శుక్రవారం పట్టాదార్ పాస్ పుస్తకాలూ పంపిణీ,ఈ-కెవైసి పనులపై డివిజినల్ అధికారులు, తహశీల్దార్లతో శుక్రవారం టెలీకాన్ఫెరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా

- తరువాయి 2లో..

## సాంకేతిక పరిజ్ఞానంతో
# శాంతి భద్రతల పరిరక్షణ







- ఐజి జివిజి అశోక్ కుమార్,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్
- జాతర విజయవంతానికి పోలీసు శాఖ కృషి భేష్ : కలెక్టర్ వెట్రిసెల్వి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :**జిల్లానేరసమీక్ష సమావేశాన్ని కలెక్టరేట్ గోదావరి హాల్‌లో శుక్రవారం నిర్వహించిన జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్, ముఖ్యఅతిథిగా హాజరైన ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్,జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి. ఇప్పటి వరకు జిల్లాలో సాధించిన ప్రగతిని గురించి ఐజికి వివరించిన జిల్లాఎస్పీ.ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్ మాట్లాడుతూ అధికారులు గతంలో మాదిరిగా శాంతి భద్రతల పరిరక్షణ చేస్తుంటే సరిపోతుంది అనుకుంటున్నారేమో గానీ అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎప్పటి కప్పుడు కింద స్థాయిలో ఏం జరుగుతుంది అనే విషయాలపై పైస్థాయి అధికారులు గమనిస్తున్నారని సీసీటీఎన్ఎస్ ప్రాజెక్ట్ లో ప్రతి విషయాన్ని న్యూ క్రిమినల్ లను అమలు పరిచే విషయాలపై అధికారులు ప్రతిది గమనిస్తున్నారని ఎక్కడి నుండి అయినా డేటాను పరిశీలన చేసేటటు వంటిసౌలభ్యం కలిగిఉన్నదని అన్నారు. జిల్లా కలెక్టర్ వెట్రీసెల్వి మాట్లాడుతూ ఏలూరులో జరిగిన జాతర మహోత్సవంలో లెక్కకు మించిన జనాభా వచ్చినా ఎటువంటి చిన్న సంఘటనలు జరగకుండా,ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కష్టపడి పనిచేసిన పోలీస్ సిబ్బందిని అందరిని అభినందిస్తూ ఇంతటి మహత్కారాన్ని కార్యానికి ఎస్పీ పోలీస్

- తరువాయి 2లో..

## రాజముద్రతో పట్టాదారు
# పాసు పుస్తకాలు

- డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు



**ఉండి,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన హద్దులతో రైతులకు రాజ్యముద్ర కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని గత ప్రభుత్వంలో లాగా రైతుల పాసు పుస్తకాలపై నాయకుల ఫోటోలను ముద్రించడం జరగలేదని ప్రస్తుత ప్రభుత్వం ఎంతో పారదర్శకతతో కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందని డిప్యూటీ స్పీకర్,ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం ఉండి మండలం పాములపర్రు గ్రామంలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో మీభూమి మీహక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల

- తరువాయి 2లో..

# మంచంలో ఉన్న బాధితుడికి రూ.15 వేలు పెన్షన్ : ఎంపీ భరోసా

ఉంగుటూరు,మేజర్ న్యూస్ : ఉంగుటూరు మండలం గొల్లగూడెం శివారు కొత్తగూడెం గ్రామానికి చెందిన బెడ్‌రిడెన్ బాధితుడు కుందేటి సోమరాజుకు నెలకు రూ.15 వేల పింఛన్ మంజూరు చేయాలని కుటుంబ సభ్యులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్,ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు,అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు లను శుక్రవారం కోరారు.గొల్లగూడెం ప్రజా ప్రతినిధులు వస్తున్నారని



తెలుసుకున్న సోమరాజు కుటుంబ సభ్యులు కొత్తగూడెం నుండి వ్యాన్లో తీసుకొచ్చి ఎంపీ కి చూపించారు. సోమరాజు కదలిని స్థితిలో ఉన్నారని కుటుంబ సభ్యులు వివరించారు. ప్రస్తుతం అందుతున్న రూ.6 వేల పింఛన్ సరిపోవడం లేదని విన్న ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించి సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

# తిరుమల తిరుపతి లడ్డూ వ్యవహారంలో వైసీపీ నాయకులు క్షమాపణ చెప్పాలి

ఏలూరు, మేజర్ న్యూస్: తిరుమల తిరుపతి లడ్డూ వ్యవహారంలో గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పి దాలకు క్షమాపణ చెప్పాలని దెందులూరు నియోజ కవర్గం జనసేన పార్టీ కన్వీనర్ కొటారు.ఆదిశేషు డిమాండ్ చేశారు. ఏలూరు నగరంలో జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో



మాట్లాడారు. ఈ సందర్భంగా ఆదిశేషు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తిరుమల తిరుపతి లడ్డు వ్యవహారంలో జరిగిన అవకతవకలపై కట్టుబడి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ మెట్లు కడగడం జరిగిందన్నారు. ఎప్పటికైనా వైసీపీ తమ తప్పిదాలకు క్షమాపణ చెబితే దేవుడు క్షమిస్తాడని, ప్రజలు కూడా గతంలో చేసిన తప్పిదాలకు కట్టుబడి 11సీట్లు ఇచ్చారని గుర్తుచేశారు. లడ్డూ వ్యవహారంలో దేవుడికి, ప్రజలకు క్షమాపణ చెప్పకపోతే వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదని ఏద్దేవా చేశారు. జనసేన వీర మహిళ కొటారు.లక్ష్మీ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో లడ్డూలో నెయ్యి వాడకుండానే, వివిధ రకాల జంతువుల అవశేషాలతో కూడిన కెమికల్స్ వాడడంవల్లే ఈ తప్పిదం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు, వీర మహిళలు, జనసేన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చింతలమ్మ అమ్మవారి గుడికి కొల్లూరి సత్తిబాబు రూ.6 లక్షలు విరాళం

**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్** : కొయ్యలగూడెంలో వేంచేసి యున్న శ్రీ చింతాలమ్మ అమ్మవారి నూతన గుడి స్థల సేకరణకు దాతలు ప్రముఖ వ్యాపారవేత్త కొల్లూరి సత్తిబాబు వారి యొక్క కుటుంబీకులు కుమారుడు శివ చేతుల మీదగా వారి స్వగృహంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీనివాస్ ,సభ్యులకు అక్షరాల 6 లక్షల రూపాయల నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ చింతాలమ్మ అమ్మవారి ఆశీస్సులు కొల్లూరి సత్యబాబు కుటుంబానికి ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.నూతన స్థల సేకరణకు విరాళాలు ఇచ్చే దాతలు ముందుకు రావాలని ప్రతి ఒక్కరు వారి యొక్క సహాయ సహకారాలను అందజేయాలని కోరారు.



# ఈ-కెవైసి,పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

మొదటిపేజి తరువాయి

కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్ పుస్తకాలకు ఈ-కెవైసి పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలకు ఈ-కెవైసి పనులలో వెనుకబడి ఉన్న టి.నర్సాపురం, అగిరిపల్లి, జీలుగుమిల్లి, ముసునూరు, తదితర మండలాల తహసీల్దార్లు తప్పనిసరిగా ప్రగతి చూపించాలని లేనిపక్షంలో చర్యలు ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. అధికారులు నిర్దేశించిన లక్ష్యాల మేరకు మ్యుటేషన్స్ ఐన భూమి వివరాలకు సంబంధించి ఈ-కెవైసి పూర్తి చేసి,భూమి సర్వేనంబర్లు, విస్తీర్ణం, పట్టాదారు పేరు తదితర భూ వివరాలలోసవరించిన భూ వివరాలు, క్యూఆర్ కోడ్,రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించాలన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలు ఈ-కెవైసి, పంపిణీని సంబంధిత తహసీల్దార్లు సక్రమంగా పర్యవేక్షించాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, వివిధ మండలాల తాసిల్దార్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

# రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు

మొదటిపేజి తరువాయి

పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా గ్రామ దేవత పాసాలమ్మ తల్లికి ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్పష్టమైన హద్దులతో రీసర్వే పూర్తి చేసి పట్టాదారు పాస పుస్తకాలను ఇవ్వడం జరుగుతుందని పాస్ పుస్తకాలలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా రైతులు సంబంధిత అధికారులను సంప్రదించ వచ్చునని ఆయన అన్నారు. రైతును రాజు చేయాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు, సర్పంచ్ కేశన శాంత కుమారి బలుసులరావు, ఎంపీటీసీ, ఏఎంసీ వైస్ చైర్మన్ యడవల్లి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కరిమెరక నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట శ్రీరాములు, మండల ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి సతీష్ రాజు, మండల తాహసిల్దార్ కావడి నాగార్జున,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రేవు కార్తీక్, కూటమి నాయకులు కార్యకర్తలు వీఆర్వోలు వీఆర్ఏలు మెడికల్ సిబ్బంది రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో శాంతి భద్రతల పరిరక్షణ

మొదటిపేజి తరువాయి

సిబ్బందిని వినియోగించి ఎటువంటి డిస్ట్రబెన్స్ లేకుండా టెక్నాలజీ పరంగా వారు వినియోగించారని కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కలెక్టర్ పోలీస్ డిపార్ట్మెంట్‌కి ఎనలేని సహాయ సహకారాలను అందించడం వలన ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉద్యోగ నిర్వహణ చేస్తున్నారని జిల్లా కలెక్టర్ కారుణ్య నియామకాలకు అనుమతులు ఇవ్వడం కేసులలో ఉన్న బాధితులకు పరిహారం చెల్లించే విషయాలలో వారు చూపించినటువంటి చొరవ ఎంతో ఆనందదాయ కమని అలాగే ఒక పెద్ద చెరువుకు గండిపడి 33 మంది ప్రవాహంలో చిక్కుకొనగా హెలికాప్టర్ పంపి వారు వేరే రాష్ట్రమైనా సరే ముందుగా కలెక్టర్ చొరవ చూపించి వారిని రక్షించిన విషయంలో తెలంగాణ గవర్నమెంట్ వారు కూడా అభినందించినారని అన్నారు. కలెక్టర్ సహాయ సహకారాలతో ఇప్పటివరకు చేసిన సేవలు కంటే మెరుగైనటువంటి సేవలను అందించుటకు కొరకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని, జిల్లాలో 100శాతం సీసీటీవీ లు అమర్చడం జరిగిందని వారి చరవతో మరింత మెరుగైన సేవలను ప్రజలకు అందింప చేస్తామని జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన జంగారెడ్డి గూడెం ఎఎస్పి సుస్మిత,ట్రైనీ ఐపీఎస్ జయ శర్మ, ఎస్బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు,డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా,డిఎస్పీ డి శ్రావన్ కుమార్,పోలవం డీఎస్పీ ఎం వెంకటేశ్వరరావు,నూజివీడు డిఎస్పి కెవివిఎన్ వి ప్రసాద్,ఏఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్, ఏపి.పిలు,ఇన్స్పెక్టర్లు ఎస్సైలు పాల్గొన్నారు.

## పోలవరం పనులు సరే - పరిహారం మాటేంటి?

మొదటిపేజి తరువాయి

ఈరోజుకి కూడా వారి డిమాండ్లు నెరవేరలేదు.అలాగే నిర్వాసిత కుటుంబాల్లో ఈ రకంగా ఉన్న అనేక మందిని రికార్డులనుంచి కూడా తొలగించారు.ఒక్క కుక్కునూరు వేలేరుపాడు మండలా ల్లోని ఈ తరహా బాధితుల సంఖ్య వెయ్యిలోపే ఉన్నారు.ఇంకోవైపు భూమికి భూమి కింద ఇంకా అనేకమంది నిర్వాసిత కుటుంబాలకు భూమి పంపిణీ చేయాల్సి ఉంది. ఇది ఇలా ఉండగా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. దీనికిగాను ముందుగా ఎవరైతే నిర్వాసిత కుటుంబాలు ఉన్నాయో వారికి పూర్తి పరిహారం చెల్లించాలని జలవనరులశాఖ ఇప్పటికి ప్రతిపాదించింది.ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించింది.ఇ ంకా ప్రాజెక్టు పరిధిలో 21వేల709నిర్వాసిత కుటుంబా లు ఉండగా వీరికి 2వేల 427 కోట్ల పరిహారం అందించాల్సి ఉంది. దీనికిగాను వచ్చే జూన్ నాటికి ఈ చెల్లింపుల ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఎలాగూ కేంద్ర వార్షిక బడ్జెట్లో పోలవరం ప్రాజెక్టుకు దాదాపు 3 వేల కోట్ల పైగా కేటాయింపులు చేశారు. అలాగే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి అనువుగా మరింతగా తగినన్ని నిధులు ఇవ్వటానికి కేంద్రం ఈమధ్యనేసంసిద్ధత ప్రదర్శించింది. పోలవరం నిర్మాణం కోసం అంటే తొలి విడతలో లక్ష ఎకరాలు సేకరణ లక్ష్యం కాగా ఇప్పటివరకు 91 వేల ఎకరాలు సేకరణ పూర్తి అయింది. అలాగే మిగిలిన భూ సేకరణ పూర్తి చేయాలని ఏలూరు కలెక్టర్ వెట్రి సెల్వి తో సహ మిగిలిన కలెక్టర్లు ఈమధ్య మరింత దృష్టి పెట్టారు. **కాలనీల కహానీ ఏంటి?-** ఒకవైపు ప్రాజెక్టు పనులను పరుగులు పెట్టిస్తున్న ప్రభుత్వం ఇంకోవైపు కాలనీల నిర్మాణంలో తగినంత శ్రద్ధ పెట్టడం లేదని విమర్శలు ఉన్నాయి.పోలవరం ప్రాజెక్టు పరిధిలో 75 పైగా పునరావాస కాలనీలను నిర్మించాల్సి ఉండగా, ఇప్పటి దాకా కేవలం 28 కాలనీలు మాత్రమే పూర్తిచేయగలిగారు. అలాగే 43 పైగా కాలనీలు ఇంకా నిర్మాణ పురోగతిలోనే ఉన్నాయి. సుమారు 16,261 కుటుంబాలను ఆయా పునరావాస కాలనీలకు తరలించగా,మరో 21 కుటుంబాలను కాలనీలకు పంపాల్సి ఉంది. పరిహారంతో పాటు కాలనీల నిర్మాణం కేవలం ఏడాది వ్యవధిలోనే పూర్తి చేయగలరా అనే అనుమానాలు నిర్వాశితుల్లో ఉన్నాయి.

## ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రజాదర్బార్

మొదటిపేజి తరువాయి

సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సంబంధిత అధికారులతో కలసి నిర్వహించారు. నూజివీడు నియోజకవర్గం నుండి నాలుగు మండలాలు నుండి వచ్చిన ప్రజలు నుండి అర్జీలను స్వీకరించి, సమస్యలను స్వయంగా మంత్రి వర్యులు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను అధికార్లు క్షేత్రస్థాయిలోకి వెళ్ళి పరిశీలించి పరిష్కారం చూపాలని, అధికారులకు మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన ప్రజాధర్బార్‌లో 25అర్జీలు రాగా వాటిలో రెవిన్యూ 11,క్రైమ్4,ఎడ్యుకేషన్ 1,సింగు1,హెల్త్ 1, ఆర్‌టిసి,2, పింఛను 4,సబ్‌రిజిస్ట్రారు 1 రాగా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి,తప్పకపరిష్కారమార్గం చూపుతామని అర్జీదారులకు మంత్రి భరోసానిచ్చారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని,ప్రజాపాలనలో ప్రజలు భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని మంత్రి తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలు తెలుసుకోవడం ద్వారా వారికి సంతృప్తి, వేగవంతమైన పరిష్కారాలు సాధ్యమవుతాయని అన్నారు.అధికారులు అంతా సహకరించాలని, ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తే అర్జీలు సంఖ్య తగ్గుతుందని అన్నారు.ప్రజాసమస్యలుపరిష్కారానికిరాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్రమంత్రులు,శాసనసభ్యులు క్రమంతప్పకుండా ప్రజాధర్బార్‌లు నిర్వహించడం ద్వారా రికార్డుస్థాయిలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని, అధికారులు అంతా అంకితభావంతో పనిచేసి ప్రజా సమస్యలు తీర్చడంలో ముఖ్య పాత్ర పోషించాలని ఆదేశించారు.

## నేడు జిల్లా ఇన్చార్జి మంత్రి

# నాదెండ్ల మనోహర్ రాక

మొదటిపేజి తరువాయి

సమావేశంలో రెవిన్యూ అంశాలు, 22ఏ,హార్టికల్చర్, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి, రహదారులు, తదితర అంశాలపై సమీక్షిస్తారు. సమావేశంలో జిల్లా మంత్రులు, శాసనమండలి, శాసనసభ్యులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొంటారు.

# కలెక్టర్ ఆదేశాలతో స్టడీ అవర్స్ ను పరిశీలించిన కేజీహెచ్ స్కూల్ హెచ్ఎం





**నర్సాపురం,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో పట్టణంలోని కేజీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నల్లంరాజు పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించారు. బుధవారం భీమవరంలోని ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రధానోపాధ్యాయులు స్టడీ అవర్స్ ను పరిశీలించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో నేతంజ చిల్డ్రన్స్ హోమ్‌లో నివాసం ఉంటూ కేజీహెచ్‌లో చదువుతున్న విద్యార్థుల స్టడీ అవర్స్‌ను గురువారం రాత్రి ప్రధానోపాధ్యాయులు నల్లంరాజు పరిశీలించారు.

కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రణాళిక బద్ధంగా చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఇదే పాఠశాలలో, ఇదే చిల్డ్రన్స్ హోమ్ లో చదివి ప్రస్తుతం పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెంట్‌గా కొనసాగుతున్న కర్రీ గాంధీ విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. మరో పూర్వ విద్యార్థి అమరావతిలోని నవరత్నాల పథకం అమలు విభాగంలో ఎస్ ఓ గా పనిచేస్తున్న ఈదావర ప్రసాద్ విద్యార్థులతో ఫోన్లో మాట్లాడారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించిన ప్రధానోపాధ్యాయులు రాజును పలువురు అభినందించారు.

# నిమ్మ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**– ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నిమ్మ రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఏలూరు అన్నే భవనంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిమ్మ, పౌల్ట్రీ రైతుల సమస్యలపై ఆయన మాట్లాడారు. నిమ్మకాయల ధరలు పడిపోవడంతో రైతులు నష్టపోతున్నారని చెప్పారు.

నిమ్మకాయలకు కనీస ధరలు రాకపోవడంతో జిల్లాలో చాలా చోట్ల రైతులు నిమ్మ తోటలు తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి నిమ్మ తోటలు కౌలుకు తీసుకున్న తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

– పౌల్ట్రీ రైతులను ఆదుకోండి –

గుడ్డు ధర తగ్గి నష్టపోతున్న పౌల్ట్రీ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రూ. 6.70 పైసలకు వెళ్లిన గుడ్డు ధర రూ. 4.25 పైసలకు పడిపోయిందని చెప్పారు. గుడ్డు ధరలు పౌల్ట్రీ రైతులకు ఆశాజనకంగా లేవన్నారు.

మేతలు మందులు ధరలు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయని, ఒక గుడ్డు ఉత్పత్తికి రూ. 5.50 పైసలు ఖర్చు అవుతుందని, ఫలితంగా ప్రస్తుత ధరలు పౌల్ట్రీ రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కావన్నారు.

# మార్చ్ 14న జాతీయ లోక్ అదాలత్



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్;** న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మార్చి14న తాడేపల్లిగూడెం కోర్టల సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ,11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ బాషా తెలియచేశారు. ఈ లోక్ అదాలత్ లో అన్ని కోర్టులలో పెండింగ్‌లో ఉన్న రాజిపడదగ్గా క్రిమినల్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు, మనోవర్తి, గృహహింస, మోటార్ వాహన ప్రమాద బీమా కేసులు రాజి చేసుకోవచ్చు అని బ్యాంకు మరియు టెలిఫోన్ ప్రీలి?టిగేషన్ కేసులు రాజీ చేసుకోవచ్చు అని తెలియచేసారు. తద్వారా కాక్షిదారులు సమయం డబ్బు ఆదా చేసుకోవచ్చు అని ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బాల బాలికలు అప్రమత్తంగా ఉండాలి






**– న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్**

**దెందులూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ శుక్రవారం దెందులూరు మండలం గోపాన్నపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గుడ్ –టచ్ బ్యాడ్–టచ్ ,బాల్య వివాహాల నిరోధం చట్టాలపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బాలబాలికలు సమాజంలో అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులకు కాకుండా తెలిసిన వ్యక్తులు కూడా వేధింపులకు గురి చేస్తున్నారని సూచించారు ప్రతి విద్యా సంస్థలలో గుడ్ టచ్ పై అవగాహన కలిగించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని బాలికలు ఎదుటి వ్యక్తితో సంభాషించేటపుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఎవరి దృష్టికి అయినా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన 1098 లేదా15100 సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాస్టర్ ట్రైనర్ పి రత్నరాజు దెందులూరు ఎం.ఈ.ఓ వరప్రసాద్, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ పి.సుభాషిని, పారా లీగల్ వాలంటీర్ యం. మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మకాయల వర్తకుల సంఘం ప్రెసిడెంట్‌గా పెనుమర్తి సురేష్ బాబు



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** నిమ్మకాయల వర్తకుల సంఘం 2026 – 27నకు నూతన కార్యవర్గం. ప్రెసిడెంట్‌గా పెనుమర్తి సురేష్ బాబు, సెక్రటరీగా రాజనాల రవికిరణ్ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కే ఎల్ఎన్‌ధన కుమార్,సిటీ కేబుల్ ఎండి పాలపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో టిడిపి యువ నాయకులు దాకారపు కృష్ణ చే నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు,మానవత సేవా సంస్థ,రోటరీ క్లబ్ ప్రతినిధులు, అధికారులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తడికవళ్ళ తారకం,తడికమళ్ళ నవీన్,గద్దె సత్యనారాయణ, దల్లి రామాంజనేయరెడ్డి,తిరుపతి త్రిపుర రమేష్, మాణిక్యాలరావు, పారిజాతగిరి చైర్మన్ అల్లూరి రామకృష్ణ,కుబేర చిట్స్ సుబ్బారావు,కుబేర చిట్స్ మోహన్,కొంద్రెడ్డి సోమరాజు, రైతులు,హమాలీలు,పశువుల వర్తకులు,మార్కెట్ యార్డ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెనుమర్తి సురేష్ బాబు తన ద్రవ్య సహాయంతో మార్కెట్ లోని 30 మంది హమాలీలకు నూతన వస్త్రాలు అందించి సత్కరించారు.

# శ్రీ నూకాలమ్మ అమ్మవారి వెండి చీర తయారీకి ద్రవ్యం సమర్పణ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారు శుక్రవారం సందర్భంగా విశేష అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. పూజ కార్యక్రమాలను ప్రధాన అర్చకులు కాళ్ళకూరి శంకర మహేష్ శర్మ బృందం నిర్వహించారు. ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు), ఆలయ కమిటీ చైర్మన్ రొంగల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు శర వేగంగా జరుగుతున్నాయి. దండా బత్తుల పద్మావతి దంపతులు (అంకలగూడెం) అమ్మవారి వెండి చీర తయారీ రూ.10,116 లు సమర్పించారు. మల్లెమడుగుల అన్నపూర్ణ పుట్టినరోజు సందర్భంగా 200 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొమ్మినేని వెంకట రమణ, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చిటికెన రాంబాబు,గాలి నూకరాజు,రొంగల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పొలసానిపల్లిలో అలజడులు సృష్టించే వారిపె చర్యలు తీసుకోవాలి






**భీమడోలు,మేజర్ న్యూస్ :** ప్రశాంతతకు, శాంతి భద్రతల పరిరక్షణకు నెలవుగా ఉన్న పొలసానిపల్లి గ్రామంలో వాటికి భంగం కలిగించి, అలజడులను సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్న వారిపై విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని, సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన కోరారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సర్పంచ్ శాసనసభ్యులు,ఆప్కాబ్ చైర్మన్,పార్లమెంటు సభ్యులు,ఉప ముఖ్యమంత్రి,ఇతర రాష్ట్ర ,జిల్లా స్థాయి ప్రముఖులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వివిధ ప్రాంతాలలో ఫెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో కొందరు గ్రామస్తులు,కిరాయి మూకలతో కలిసి వాటిని చించి వేశారు. ధ్వంసం చేసారని ఆరోపించారు. దీనిపై సర్పంచ్,గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు కొందరు,కూటమి నాయకులు పోలీసులకు శుక్రవారం ఉదయం ఫిర్యాదు చేశారు. దీనితో పాటు తమ వద్ద గల అందుబాటు ఆధారాలతో పాటు, సి.సి ఫుటేజి ని సైతం పోలీసులకు ఫిర్యాదుతో పాటు అందజేశారు.

# రాష్ట్రంలోనే ఆదర్శంగా నూజివీడు మున్సిపాలిటీ





**– మునిసిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి**

**నూజివీడు,మేజర్ న్యూస్ :** నూజివీడు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ అధ్యక్షతన, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార ,పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2025–2026 సంవత్సరముకు సవరించిన బడ్జెట్ అంచనాలు 2026–27 సంవత్సరంనకు బడ్జెట్ అంచనాలుపై సుదీర్ఘంగా సమీక్షించారు. శాఖలు వారీగా,వార్డులు వారీగా,పనులు వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉందని,ఇందుకు నేను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు. మునిపాలిటీ సేవలు ప్రజలకు సంతృప్తి చెందేలా ఉండాలని, అంతేగాని మునిపల్ కార్యాలయంపై ఏఒక్క ఫిర్యాదు వచ్చినా క్షమించేది లేదని స్పష్టం చేశారు.త్రాగునీరు, డ్రైన్లు, శానిటేషన్ పక్కాగా ఉండాలని, ఏ ఒక్కటి లోటుకనబడినా శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.రానున్న వేసవి దృష్టిలో పెట్టుకుని ఎక్కడా త్రాగునీటికీ ఎటువంటి సమస్య రాకుండా పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయాలన్నారు.ఇందుకు నిధులు కొరత ఉండదని చెప్పారు.మునిపల్ పరిధిలో పార్కులు అన్నింటిని అభివృద్ధి చేసి ప్రజలకు వాడుకులోకి తేవాలని అన్నారు.

చిన్నారులకు,వృద్ధులకు,విశ్రాంత ఉద్యోగులకు ఉదయం పూట వాకింగు చేసుకుటకు, ఉల్లాసంగా కొంత సమయాన్ని గడపడం కోసం పార్కులు అభివృధి చాలా అవసరం అన్నారు. కుటుంబ, బంధు,స్నేహబంధాలు మరింత బలపడటానికి, పర్యావరణం పరిరక్షణకు, ఆరోగ్యవంతమైన జీవితానికి చాలా అవసరం అన్నారు. నూజివీడు మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా, డ్రైన్లు అభివృద్ధి, పారిశుధ్యం,రహదారులు అభివృద్ధి, పేదలు గృహనిర్మాణం వంటి అంశాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కమీషనరు కొరపాటి పీరయ్య, కౌన్సిలర్లు, ఇంజనీరింగు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ బాబు యూనివర్సిటీని రద్దు చేయాలి



**నరసాపురం,మేజర్‌న్యూస్:** తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న ఫీజుల దోపిడి పై తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనలకు సిద్ధమైన ఎస్.ఎఫ్.ఐ నాయకులను కిడ్నాప్ చేయించిన మోహన్ బాబు, విష్ణు లను వెంటనే అరెస్ట్ చేసి మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని శుక్రవారం స్థానిక గాంధీబొమ్మ సెంటర్లో యస్ యఫ్ ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రసాద్,సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.త్రిమూర్తులు మాట్లాడుతూ తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలపై ఉన్నత విద్యామండలి స్పందించి విద్యార్థులనుండి అక్రమంగా వసూలు చేసిన 26 కోట్ల రూపాయలు తిరిగిచెల్లించాలని చెప్పినమోహన్‌బాబు యూనివర్సిటీ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా తిరిగి మళ్ళీ అదనంగా ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థులు తెలపడంతో మోహన్ బాబు యూనివర్సిటీ లో ఫీజు దోపిడికి వ్యతిరేకంగా విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళనకు సిద్ధమవుతుండగా మోహన్ బాబు యూనివర్సిటీ పి.ఆర్.ఓ సతీష్ అతనితో పాటు మరో 30 మంది బౌన్సర్లు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు అక్బర్,వినోద్ లను కిడ్నాప్ చేసి సున్నిపక్కిలో వారిపై విచక్షణ రహితంగా దాడిచేయడం దారుణమన్నారు.

పోలీసులు సకాలంలో స్పందించడం వల్ల ప్రమాదం తప్పిందని లేదంటే వారిని హతమార్చేవారని వారు తెలిపారు. మోహన్ బాబు,విష్ణు,పిఆర్ఓ సతీష్ లపై రౌడీషీట్, పీడీ యాక్ట్ పెట్టాలని వారు డిమాండ్ చేస్తారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిరి,జాన్ జిల్లా ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు ధనుజయ్,చందు, జోషప్, శ్రావణి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాలక మండలి దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలి

**– ఆలయ చైర్మన్‌గా బొంగు రవికుమార్**

**: ఎమ్మెల్యే డా.కామినేని వెల్లడి**



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** దేవస్థానం అభివృద్ధికి పాలకమండలి కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. ముదినేపల్లి మండలం సింగరాయపాలెం చేవూరు పాలెం సెంటర్లో వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం,అభినందన సభలో పాల్గొన్నారు. చైర్మన్‌గా బొంగు రవికుమార్ సభ్యులుగా ఉప్పలపాటి విమల,వడ్లమాని నాగలలిత,నీలం శివరమేష్ ,పరసా కృష్ణ ,బురుబోయిన సోవమ్మ ,కొట్టి సుబ్బలక్ష్మి ,దగాని నాగలక్ష్మి ,బెజవాడ నాగ వెంకట రాధాకృష్ణ ,భట్టిప్రోలు నాగశిరీష ,కొంతి నాగకొండలను ఆలయ సహాయ కమిషనర్ రుద్రరాజు గంగా శ్రీదేవి ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నర్సింహారావు,మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి,ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్ , బొర్రా చలమయ్య, కోటప్రోలు కృష్ణారావు,బిజెపి జనసేన మండల పార్టీ అధ్యక్షులు సత్యవోలు నాగలక్ష్మి, వీరంకి వెంకయ్య,నాయకులు ఏఎన్ బాబు,దావు నాగరాజు,పోసిన పాండురంగారావు,చలసాని జగన్మోహన రావు, యర్ర రాంబాబు ,కొత్తూరు విటల్ , తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి లో చేరిన వైసిపి నాయకులు

**– ఘనంగా పెంటపాడు మండల సర్వసభ్య సమావేశం**



పెంటపాడు /తాడేపల్లిగూడెం ,మేజర్ న్యూస్; తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు పెంట పాడు మండలం సర్వసభ సమావేశం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భవన,ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డ్ చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) అధ్యక్షతన పెంటపాడు మండలం అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు ఆధ్వర్యంలో పెంటపాడు మండలం పడమర విప్పర్రు మాజీ సర్పంచ్, వైకాపా నాయకుడు పసల చంటి తన అనుచరులు 50 మందితో కలిసి తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారు. వారికి బాబ్జి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. వలవల బాబ్జి మాట్లాడుతూ తెదేపాలో కష్టపడే పని చేసిన ప్రతి నాయకులకి కార్యకర్తల కు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. పసల చంటి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకే తెదేపాలోకి చేరానని తెలిపారు. ఈ సమావేశంలో పాతూరి రాంప్రసాద్ చౌదరి, గారపాటి భాస్కరరావు, నల్లమిల్లి గోపిరెడ్డి, ములగాల బాబ్జి, ఆకాశపు స్వామి, పద్మనాభుని మురళి , సబ్బినిసు కృష్ణమోహన్ గురుజు సూరిబాబు, బందారు వెంకట్రావు, దాసరి కృష్ణవేణి, ముప్పిడి రమేష్, కుదుళ్ళ చంద్రశేఖర్, నేక్కలపూడి వీర్రాజు, వాసా గణపతి, అచ్యుత సత్యనారాయణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తను పరామర్శించిన ఇన్చార్జి రఘురాం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం రూరల్ మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన నార్ని రవికాంత్ నాగు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని వారిని పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పిన వైఎస్ఆర్సిపి నియోజకవర్గం వడ్డీ రఘురాం నాయుడు. నాగు కుటుంబానికి అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గుండు మొగుల బలుసులు,చిట్టూరి బాపన్న,కండెల్లి రాజేష్,పొనుకుమాటి శ్యామ్,ర్యాలీ తాతరావు, సత్యనారాయణ, గెద్దం శేఖర్, నాగన్న, సతీష్, సతీష్, వెంకన్న మార్గపూడి సుబ్బారావు, దారపు రెడ్డి శ్రీనివాస్, నార్ని శంకర్, కవులూరి వెంకన్న, మాకిరెడ్డి వెంకటేష్ రెడ్డి, రెడ్డి రమేష్ రెడ్డి, దొరబాబు, పాలూరి దొరబాబు, నారాయణ, కలిసెట్టి తాతరావు, రాజా త్రినాథ్, పట్నాల గణపతి, కిరణ్ రెడ్డి, బూడి ప్రసాద్ ,తానేటి అజయ్,గోపి జానీ పాల్గొన్నారు.

## మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలి : డివైఈవో సుధాకర్



చాట్రాయి, మేజర్ న్యూస్, పదవ తరగతిలో మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలని నూజివీడు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి సుధాకర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని చనుబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థుల 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు తీరును ఉపాధ్యాయులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశలో పదవ తరగతి కీలకమని, పై చదువులకు పునాది వంటిదని డివైఈవో సుధాకర్ పేర్కొన్నారు.

విద్యార్థులు ఏకాగ్రతతో ఇష్టంగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 1 మాసగిరి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి 2 బ్రహ్మచారి, ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాద్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలోనే గ్రీన్ ఎనర్జీ హబ్ గా ఆంధ్రప్రదేశ్






– రాష్ట్రంలో తొలిసారిగా ఆగిరిపల్లిలో గ్యాసు కనెక్షన్ల స్మార్టు మీటర్లు

– ప్రారంభించిన మంత్రి కొలుసు పార్ధసారథి

**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్ :** ఆగిరిపల్లి మండలంలో ఆగిరిపల్లి గ్రామంలో శుక్రవారం మెగా గ్యాసు సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్యాసు కనెక్షన్ స్మార్టు మీటర్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి ముఖ్య అతిథిగా పాల్గొని, స్మార్టు గ్యాసు మీటర్లు అధికారికంగా ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్ధసారథి మాట్లాడుతూ రోజు మన ప్రాంతంలో పియన్ జి డ్రైవ్ 2.0 కార్యక్రమంలో భాగంగా గృహాలకు గ్యాసు కనెక్షన్లను ప్రారంభించడం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ ఆంధ్రా,స్వర్ణాంధ్ర 2047 విజన్ తో అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే ఒక గ్రీన్ ఎనర్జీ హబ్ గా మార్చాలన్నది వారి సంకల్పం అని, టెక్నాలజీని ఉపయోగించి ప్రజలు జీవన ప్రమాణాలను పెంచడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడూ ముందుంటాయని అన్నారు. ఆశయాలకు అనుగుణంగానే ఈ రోజు మనం కాలుష్యం లేని క్లీన్ ఉ గ్రీన్ ఫ్యూయల్ ని ప్రోత్సాహం ఇస్తున్నామని అన్నారు. మన రాష్ట్రాన్ని "గ్రీన్ ఆంధ్ర" మరియు "స్మార్ట్ ఆంధ్ర"గా మార్చే దిశగా ఈ ప్రాజెక్టు ఒక కీలక ముందడుగు వేసిందని ఇది మంచి శుభ పరిణామం అన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ భారతదేశాన్ని గ్యాసు బేస్డ్ ఎకానమీగా మార్చాలని పిలుపు నిచ్చారని, దేశం నలుమూలలా గ్యాసు పైపైన్లను అనుసంధానించే ప్రాజెక్టులు ద్వారా తూర్పు మరియు దక్షిణ భారత దేశానికి గ్యాసు సరఫరా భద్రతను కల్పిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు గ్యాసు పైపుపైన్లు అంటే కేవలం మెట్రో సిటీలకే పరిమితం అనుకునేవాళ్ళమని, కాని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు వల్ల ఈ రోజు దేశంలోని 98 శాతం జనాభాకు ఈ సిటీ గ్యాసు డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ అందుబాటులోకి వచ్చిందని అన్నారు.

స్వచ్ఛమైన ఇంధనం అనేది లగ్జరీ కాదు అది ప్రజలు హక్కు అని ప్రభుత్వం నిరూపించిందని అన్నారు. ప్రతి ఇంటికి పైపులైన్లు గ్రాసు అందించి, ఆర్థిక వ్యవస్థలో కార్బన్ ఎమిషన్ తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించి, భావితరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించడమే ముఖ్యఉద్దేశం అన్నారు. మెగా గ్యాసుసంస్థ ఈవిధమైన స్మార్టుగ్యాసుసేవలను అందించడం అభినందనీ యం అన్నారు. ఈ కార్యక్రమంలో మెగా గ్యాసు సంస్థ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన కార్యాలయంలో ప్రజా దర్బార్



**నరసాపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలు హాజరై తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అనేక సమస్యలకు తక్షణ పరిష్కారం అందించారు. తక్షణ పరిష్కారం సాధ్యం కాని సమస్యలపై సంబంధిత పై అధికారులకు వెంటనే చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించేలా స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన వన పంటల సాగుకు ఔత్సాహిక రైతులు ముందుకు రావాలి





– ప.గో.జిల్లాలో ఘనంగా నిర్వహించిన హార్టికల్చర్ కాన్ క్లేవ్ – 2026

**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం టౌన్ హాల్ నందు శుక్రవారం జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'హార్టికల్చర్ కాన్ క్లేవ్ – 2026' సదస్సుకు జిల్లా కలెక్టర్ చదలగూడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి.ప్రభాకరరావు పాల్గొన్నారు. వెంకట్రామన్నగూడెం ఉద్యాన యూనివర్సిటీ,కొవ్వూరు ఉద్యాన పరిశోధనా స్థానం నుండి శాస్త్రవేత్తలు, ఉద్యానశాఖ ప్రధాన కార్యాలయం నుండి అధికారులు పాల్గొని వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రతి మూడు నెలలకు ఒకసారి తాడేపల్లిగూడెం, ఆచంట నియోజకవర్గ స్థాయిలో కూడా నిర్వహించుకుంటే రైతులకు అవగాహన కలిగి ఉద్యానవన పంటల సాగుకు ముందుకు వస్తారన్నారు. ఒక ఫ్లవర్ సుమారు రూ. 50 నుండి రూ. 200 వరకు ఉంటుందన్నారు.

ఇవి బెంగుళూరు, హైదరాబాదు వంటి నగరాల్లో బాగా విస్తరించి ఉన్నాయని, హైడ్రోపోనిక్ కల్టివేషన్ వలన చాలా లాభాలు ఉన్నాయని, తక్కువ విస్తీర్ణంలో, ఎటువంటి సాయిల్ కండిషన్స్ ఉన్న సాగు చేయవచ్చు అన్నారు. మన జిల్లాలో సుమారు 2 లక్షల ఎకరాలలో ఖరీఫ్,రబీలలో వరి సాగు చేస్తున్నామని,వాతావరణ పరిస్థితులు కారణంగా నష్టాలు కూడా రైతులు ఎదుర్కొంటున్నారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మన ఆదాయం పెరిగినప్పుడు మన ఆహార అలవాట్లు గాని, మనం వాడే వస్తువులు కానీ మారుతూ వస్తాయన్నారు. కొవ్వూరు రీజనల్ హార్టికల్చర్ రిసోర్స్ స్టేషన్ సీనియర్ ప్రొఫెసర్, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ వి.శివకుమార్ ఉద్యానవన సాగులో హైడ్రోపోనిక్స్, పోలి హౌసెస్,ఫ్లడ్ అండ్ డ్రైన్, డిప్ వాటర్ కల్చర్, డ్రిప్ సిస్టం,విక్ సిస్టం,ఏరో ఫోనిక్స్, ఆక్వా ఫోనిక్స్,పాన్ అండ్ ప్యాడ్ కూలింగ్ సిస్టంల ఏర్పాటు ద్వారా కూరగాయలు,పండ్ల తోటలు,పూలసాగు,మెళుకువలను క్షుణంగా వివరించారు.

ఈ సదస్సులో రాష్ట్ర ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి.ప్రభాకర్ రావు,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.హరి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి పి.శ్రీలక్ష్మి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ఏ.నాగేంద్ర ప్రసాద్, ఉద్యానవన రైతులు, ఔత్సాహిక రైతులు, ఉద్యానవన సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## : ఎమ్మెల్యే బాలరాజు



**టి.నరసాపురం, మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని శాసన సభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. తెడ్లం గ్రామంలో మీ భూమి– మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను శుక్రవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూమి హక్కులను చట్టబద్ధంగా పరిరక్షించడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని ఆయన తెలిపారు. భూముల కొలతలు, సరిహద్దులు, యాజమాన్య హక్కులు పూర్తిగా పరిశీలించి, పారదర్శకంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పాస్ పుస్తకాల ద్వారా రైతులు బ్యాంకు రుణాలు సులభంగా పొందవచ్చునని ఆయన తెలిపారు. గత పాలకులు లాండ్ టైటిల్ యాక్ట్ పేరుతో వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. మండలం లో భూ సమస్యలు పరిష్కరించి అర్హులైన పేదలకు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సాయిబాబు,టిడిపి రాష్ట్ర కార్యదర్శులు శీలం వెంకటేశ్వరరావు, జయ్యవరపు శ్రీ రామమూర్తి, జనసేన మండల అధ్యక్షులు అడపా నాగరాజు,టీడీపీ మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్, బండి శ్రీనివాస రావు, కేతిరెడ్డి వీరా రెడ్డి,ఎంఆర్డి ప్రసాద్, దించినాలా బ్రహ్మం,కె జగ్గవరం సొసైటీ చైర్ పర్సన్ బొంతు సత్యనారాయణ,సిహెచ్ నవీన్,ఒంటిపల్లి సోమేశ్వరరావు, రాచప్రోలు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి ప్రభుత్వానికి సహకరించండి

## : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్;** నిరంతరం ప్రజల క్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించాలని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి వివిధ సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సారధ్యంలో నిరంతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇస్తామని అన్నారు. ప్రజలు నిత్యం ఎదుర్కొనే వివిధ సమస్యల పరిష్కారం కోసం అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారని అన్నారు. తాగునీరు, విద్యుత్తు, రోడ్లు, డ్రైన్లు తదితర మౌలికసదుపాయాల ను పూర్తిస్థాయిలో కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు వర్తనపల్లి కాశి, పుల్ల బాబి, అడపా ప్రసాద్, చాపల రమేష్, పాలూరి వెంకటేశ్వరరావు, నల్లగంచి రాంబాబు, మద్దాల మణికుమార్, అడ్డగర్ల సురేష్, గట్టెం నాని, నీలపాల దినేష్ యాదవ్, బైనపాల ముఖేష్, వాడపల్లి సుబ్బరాజు, పేతిన గిరిధర్, ఉడతా బాలాజీ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరికి జరిమానా



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరికి జంగారెడ్డిగూడెం కోర్టులో ఒక్కొక్కరికి రూ. 10వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. పట్టణ పోలీసు పరిధిలో ఇటీవల నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరిని శుక్రవారం కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ నక్కా వెంకటేశ్వర్లు ఒక్కొక్కరికి రూ. 10వేలు చొప్పున జరిమానా విధించారు.

# అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి



– మోడీ, ట్రంప్ దిష్టిబొమ్మలు దహనం – అన్నదాతలు ఆగ్రహం

**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్ :** మన వ్యవసాయాన్ని దెబ్బతీసి రైతాంగానికి తీవ్రంగా నష్టం కలిగించే అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని, మన వ్యవసాయాన్ని కాపాడాలని,రైతాంగాన్ని రక్షించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లి లోని పాల కేంద్రం వద్ద పాడి రైతులు,మొక్కజొన్న రైతులు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ట్రంప్, మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మన వ్యవసాయాన్ని నాశనం చేసే అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని వద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా అమెరికాతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నదని విమర్శించారు. ఈ అగ్రిమెంట్ అమలు అయితే అమెరికా నుండి మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, పండ్లు,కూరగాయలు తదితర పంటలు,పాలు,పాల పదార్థాలు ఎలాంటి దిగుమతి సుంకాలు లేకుండా పెద్ద ఎత్తున మన దేశంలోకి దిగుమతి అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. లేనిపక్షంలో రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి గుర్రం రాంబాబు, పాల రైతులు, మొక్కజొన్న రైతులు గారపాటి సత్యనారాయణ, మద్దిపాటి వెంకటేశ్వరరావు, భీమడోలు ధర్మరాజు, పోలుకొండ నాగరాజు, పదిలం కృష్ణారావు, వీరవల్లి పండు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్స్‌లో విజయీభవ ప్రోత్సహకాలు





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెంలోని కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో స్థానిక భారతీయ మైత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు పంది పోతురాజు నిర్వహణలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో విజయీభవ పేరుతో పదో తరగతి నుండి ఎల్.కెజీ వరకు గల విద్యార్థిని, విద్యార్థులు వారి తరగతులలో ముందంజులో నిలచిన 18 మంది చిన్నారులకు మెడల్స్ అందజేశారు.

పర్యావరణ ఆవశ్యకతను తెలియజేస్తూ ఒక మొక్క బహుకరించి వారి తల్లితండ్రులకు సత్కరించారు. ఈ సందర్భంగా విశేష సేవలు అందిస్తున్న ప్రముఖులను కూడా ఆత్మీయ సత్కారం చేశారు.

కిడ్స్ స్కూల్ డైరెక్టర్ కోరా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారత వైమానిక దళ కమాండర్ గేడ కళ్యాణ చక్రవర్తి పాల్గొని స్ఫూర్తి దాయక ప్రసంగం చేశారు. ఆధ్యాత్మిక వేత్త కెవిఎల్ఎన్ ధన కుమార్,చిట్రోజు తాతాజీ, దల్లి రామాంజనేయ రెడ్డి, తదితరులు పోతురాజు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న 18 మంది వ్యక్తులను, సంస్థలను సత్కరించారు.

## 12న సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొనాలి




**పెదపాడు,మేజర్న్యూస్ :** ఈ నెల 12 దేశ వ్యాప్త సార్వ త్రిక సమ్మెలో గ్రామ పం చాయతీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, ఏపీ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జిల్లా కార్యదర్శి పి కిషోర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఏపూరు,అప్పన వీడు పంచాయతీ కార్మికుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో కిషోర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు రాయితీలు కల్పిస్తున్నదని విమర్శించారు. బ్రిటిష్ కాలం నాటి నుండి భారతదేశంలో ఏఐటియూసీ, తదితర కార్మిక సంఘాలు పోరాడి సాధించిన 29 రకాల కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చిందని అన్నారు. 8 గంటల పనిని 12 గంటలకు పెంచుతున్నారని అన్నారు. రాత్రి సమయాల్లో మహిళలు పనిచేయాలని నిబంధన తీర్చుకొస్తున్నారని విమర్శించారు. 16 జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన ఈ సమ్మెలో పంచాయతీ ఉద్యోగులు కూడా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జోజి, నాంచారయ్య, వెంకన్న, రాజు, తిరపతి తదితరులు పాల్గొన్నారు.

# వేలిముద్రల నిపుణుడు శ్రీనివాసరావుకు ఘనంగా సత్కారం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** వేలిముద్రల నిపుణుడు శ్రీనివాసరావును ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావం కలిగిన అధికారులే పోలీస్ శాఖకు నిజమైన ఆభరణాలని జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ కొనియాడారు. గతంలో ఏలూరు జిల్లా ఫింగర్ ప్రింట్ యూనిట్‌లో ఎస్ఐగా పనిచేసి, ప్రస్తుతం ఇన్‌స్పెక్టర్‌గా కాకినాడకు బదిలీ అయిన శ్రీనివాసరావుని ఆయన ప్రతిభను గుర్తిస్తూ జిల్లా ఎస్పీ ఘనంగా సత్కరించారు. శ్రీనివాసరావు ఏలూరు జిల్లాలో పనిచేసిన కాలంలో తన వేలిముద్రల విశ్లేషణ నైపుణ్యంతో అనేక క్లిష్టమైన కేసులను ఛేదించడంలో కీలక పాత్ర పోషించారు అని,100 ఆస్తి సంబంధిత కేసులలో నిందితులను గుర్తించి, నేరస్తుల ఆట కట్టించారు. 2024వ సంవత్సరంలో 45 కేసులు, 2025వ సంవత్సరంలో 75 కేసులలో నేరస్తుల అరెస్టుకు తన సాంకేతిక పరిజ్ఞానంతో తోడ్పడ్డారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీనివాసరావులో ఉన్న ప్రత్యేక లక్షణాలను ప్రస్తావించారు. బాధ్యతా యుతమైన విధి నిర్వహణ: చెబితే చేసేవారు కొందరైతే, చెప్పకుండానే తమ బాధ్యతను గుర్తించి చేసేవారు ఉత్తములు అని శ్రీనివాసరావు రెండో కోవకు చెందిన అధికారి అని ఎస్పీ ప్రశంసించారు. సిబ్బంది తక్కువగా ఉన్నప్పటికీ, తన వ్యక్తిగత శ్రమతో, నాయకత్వ లక్షణాలతో అసాధ్యమైన కేసులను కూడా సుసాధ్యం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు,జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత ఆర్,ట్రైనింగ్ ఐపిఎస్ జయ శర్మ ,ఎస్బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హబీబ్ బాషా ,జిల్లా పోలీసు అధికారులు , సిబ్బంది పాల్గొని శ్రీనివాసరావుని అభినందించారు.

## ఇన్నోమాన్ - 26లో సిఆర్ఆర్ పీజీ కళాశాల విద్యార్థుల ప్రతిభ





**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరులోని సెయింట్ థెరిస్సా మహిళా కళాశాలలో మెనేజ్మెంట్ విద్యార్థులకు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇన్నోమేన్–2026 వివిధ పోటీలలో సర్.సి.ఆర్. రెడ్డి పీజీ కళాశాల ఎం.బి.ఏ., బి.బి.ఏ., ఎం.సి.ఏ, విద్యార్థులు ఎనిమిది (ఫార్మల్ ఈవెంట్స్ హెచ్ ఆర్ మైండ్స్ లో రెండు, ఇన్ఫార్మల్ ఈవెంట్స్ లో నాలుగు, ఇన్ స్టా రీల్ లో ఒకటి, ఇగ్నైట్ ది స్టేజ్ లో ఒకటి) బహుమతులను సాధించి ఒవరాల్ ఛాంపియన్–షిప్ ను కైవశం చేసుకున్నారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను సర్ సి.ఆర్. రెడ్డి విద్యాసంస్థల కార్యదర్శి డా.ఎం.బి.ఎస్.వి ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ వల్లభనేని శ్రీకృష్ణ, పీజీ కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.ఏ. రామరాజు, పీజీ కోర్సుల డైరెక్టర్ డా. వి.ఆర్.యస్. బాబు యలమర్తి, ఎం.బి.ఏ. డైరెక్టర్ డా. ఆర్ శ్రీనివాసరావు ఎం.సి.ఏ. విభాగాధిపతి ఎం.రత్నాకర్ అధ్యాపకులు డా.వై.సౌజన్య, డా.తేర రాజేష్,పాలి సుబ్బారావు, యం. ఉపేంద్ర, జివిఎస్ రవీంద్రబాబు, వి శ్రీనివాసరావు, పి అపర్ణ, సిహెచ్ జ్యోతి, ఎన్. సురేష్ కుమార్ మెహబూబ్ కరిష్మా మొదలగు వారు పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

## నేడు పోలీసులు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** కుక్కునూరు పోలీసుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిరవల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఈ శిబిరం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తారని ఈ శిబిరంలో ప్రసూతి విభాగం జనరల్ మెడిసిన్ ఎముకలు,కీళ్ల విభాగం చెవి ముక్కు గొంతు విభాగం చర్మ వ్యాధులు విభాగం కార్డియాలజీ విభాగం గైనకాలజీ విభాగం కంటి విభాగం మొదలైన వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు ఎండి ఎంబిబిఎస్ అర్హత కలిగిన వైద్య నిపుణులు రావటం జరుగుతుందని అందువల్ల మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్ఐ రాజారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఈ నెల 12 దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొనాలి




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈ నెల 12 దేశవ్యాప్త సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకటరావు పిలుపునిచ్చారు. కార్మిక వర్గం 100 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసే అధికారం మోడీకి ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ఐఎఫ్‌టియు ఏలూరు నగర విస్తృత సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మిక చట్టాలు రద్దు చేస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోకపోతే కార్మిక వర్గం తగిన రీతిలో కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుతుందని ఆయన హెచ్చరించారు. ఈనెల 9వ తేదీన ఐ.ఎఫ్‌టియు, ఏ.ఐ.టీ.యు.సీ సంఘాల ఆధ్వర్యంలో జరిగే మోటార్ సైకిల్ ర్యాలీని,12వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను ఐఎఫ్‌టియు అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొవాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో ఐ.ఎఫ్‌టియు అనుబంధ సంఘాలకు చెందిన లావేటి కృష్ణారావు, బి.వెంకటేశ్వరరావు, జి.బాలు,డి.రత్నబాబు,అన్నవరం, అప్పారావు ,నెహ్రూ బాబు, పిచ్చయ్య, సూర్యనారాయణ, రాము లక్ష్మణరావు, దుర్గారావు,చల్లా శ్రీను,పిన్నింటి త్రినాథ్,పెద్దిరాజు,వెంకటేశ్వర రావు, చంద్రశేఖర్, కిషోర్, వీరి నాయుడు, వెంకట రమణ, నూకరాజు, విజయ్, ఎల్.సత్యనారాయణ, లింగమల్లు శ్రీనివాసరావు, కె.విజయలక్ష్మి, ఆర్. నూకరాజు,టీ నాగు, డి.వీరి నాయుడు, ఎం.వెంకట రమణ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# ముగిసిన ఆశ్రం చాలెంజెస్ ట్రోఫీ అంధుల క్రికెట్ టోర్నమెంట్





**– ఆంధ్రప్రదేశ్ జట్టుకు విజేతగా,తెలంగాణ జట్టుకు రన్నరప్‌గా బహుమతుల ప్రదానం**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరులోని ఆశ్రమ్ కళాశాల క్రికెట్ మైదానంలో నిర్వహించిన ఆశ్రమ్ చాలెంజెస్ ట్రోఫీ అందుల క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ఘనంగా ముగిసింది. టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం (క్లోజింగ్ సెరిమనీ)ను నిర్వహించి, మూడు టీ20 మ్యాచ్లలో విజేతగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ జట్టుకు, రన్నరప్‌గా నిలిచిన తెలంగాణ జట్టుకు బహుమతులు అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి,జిల్లా అజీజ్ హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వం తరపున దివ్యాంగ క్రీడాకారులకు ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

ప్రత్యేక అతిథులుగా ఆశ్రం కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస రాజు,నారా ఫౌండేషన్ చైర్మన్ నారా శేషు, గుప్తా ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు,క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్, రాష్ట్ర కార్యదర్శి జి.రవీంద్రబాబు,అర్జున అవార్డు గ్రహీత ఐ.అజయ్ కుమార్ రెడ్డి క్రీడాకారులను అభినందించారు.జిల్లా అంధుల క్రికెట్ కమిటీని కూడా అధికారికంగా ప్రకటించారు. కమిటీ అధ్యక్షులుగా కె.జయరాజు, కార్యదర్శిగా కె.మదన్,ఉపాధ్యక్షులుగా బాలస్వామి, సంయుక్త కార్యదర్శిగా కర్నుడు, ఖజానాదారుగా మిస్సమ్మ, కార్యనిర్వాహక సభ్యులుగా సూర్యకుమార్,కుమారి అంజులను నియమించినట్లు తెలిపారు. క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి జి. రవీంద్రబాబు మాట్లాడుతూ, ఇటీవల విజయవాడలో నిర్వహించిన నాగేష్ ట్రోఫీ నేషనల్ క్రికెట్ టోర్నమెంట్ ఫర్ ది బ్లైండ్ గ్రూప్–ఏ మ్యాచ్లలో ఐదు రాష్ట్రాలు పాల్గొన్నాయని, అందులో ఆంధ్రప్రదేశ్ జట్టు గ్రూప్ టాపర్ గా నిలిచిందని తెలిపారు. ఆ సూపర్ 8 మ్యాచ్లు త్వరలో న్యూఢిల్లీలో జరగనున్నాయని చెప్పారు. గత మూడు రోజులుగా ఆశ్రమ్ మెడికల్ కాలేజ్ సహకారంతో ఏలూరులో పురుషుల అంధుల క్రికెట్ మ్యాచ్లను విజయవంతంగా నిర్వహించామని వివరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ జట్టు ఇప్పటి వరకు ఏడు జాతీయ టోర్నమెంట్లు జరగగా, ఐదు సార్లు జాతీయ ఛాంపియన్ గా నిలిచిందని, ఈ ఏడాది కూడా అదే స్థాయి ప్రదర్శన కొనసాగిస్తామని అర్జున అవార్డు గ్రహీత ఇండియన్ బ్లైండ్ క్రికెట్ మాజీ కెప్టెన్ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ కోచ్ అజయ్కుమార్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మ్యాచ్లు ఏలూరులో ఘనంగా నిర్వహించడానికి కృషి చేసిన కె. మదన్ ,కె.జయరాజును క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి రవీంద్రబాబు అభినందిచారు.

# హాస్టల్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నిలిపివేయాలి




**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** హాస్టల్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నిలిపివేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ అధికారులను కోరారు. బుట్టాయిగూడెంలోని గిరిజన బాలుర కళాశాల వసతిగృహం స్థలములో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు చేయవద్దని కోరుతూ పిడిఎస్‌యు ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ మాట్లాడుతూ కాలేజ్ హాస్టల్ శిథిలమై పోయిందని కొత్త హాస్టల్ భవనాలు నిర్మించాలని అనేక పోరాటాల ఫలితంగా ప్రభుత్వం రూ.2 కోట్ల 75 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. శిథిలమైయిన హాస్టల్ భవనాలను కూల్చి వేసి అదే స్థలములో హాస్టల్ భవనాలు నిర్మించకుండా ఐటిడిఏ అధికారులు గిరిజన షాపింగ్ కాంప్లెక్స్ భవనాల నిర్మాణ పనులు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. హాస్టల్ స్థలములో హాస్టల్ నిర్మించకుండా బూసరాజుపల్లి టీచర్స్ క్వార్టర్స్ దగ్గరకు మార్చడం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. దీనివలన ఇంటర్ డిగ్రీ విద్యార్థులు కళాశాలకు మూడు నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్లి రావడానికి తీవ్రమైన ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జి.తేజ, కే.జంపన్న,జి. లచ్చిరెడ్డి, ఎం.మనోజ్, పి. యశ్వంత్, ఏ.విష్ణు, కె.నరేంద్ర, టి.వరుణ్ తదితరు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యతో భవిష్యత్తులో ప్రయోజనాలు





**– హాస్టల్ విద్యార్థులకు రాత్రి భోజనాన్ని వడ్డించిన కలెక్టర్ నాగరాణి**

**ఆకివీడు, మేజర్ న్యూస్ :** ఆకివీడు సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ క్రమం తప్పకుండా వసతి గృహాలకు హాజరు అవ్వాలని, మీ అన్నదమ్ములు కూడా వసతి గృహానికి వచ్చేలా చూడాలన్నారు. మీకు మంచి చదువు, ఆహారాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుందని తెలిపారు. వసతి గృహంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. దోమలు రాకుండా కిటికీలకు మెష్ లు వేయించాలని ఆదేశించారు. హాజరు శాతం తక్కువగా ఉండటంపై కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇంత మంచి వసతి గృహంలో కేవలం 26 మంది విద్యార్థులు మాత్రమే ఉండటంతో అక్కడికి వచ్చిన స్టూడెంట్స్ రక్షణ దళం బృందానికి వసతి గృహంలో చేరికలు పెరిగేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, మీ ద్వారా మా దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫిర్యాదులు మాత్రమే కాదని, వసతి గృహాల సంక్షేమం, విద్యార్థులు చేరికలకు కూడా బాధ్యతగా తీసుకోవాలని రక్షణ దళం బృందానికి వివరించారు. విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు భోజనాన్ని కొసరి కొసరి వడ్డించారు.ఈ సందర్భంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి.అరుణ కుమారి, వసతి గృహ సంక్షేమ అధికారి జి.ఎన్.వి ఫణి కుమార్, ఆకివీడు నగర పంచాయతీ కమిషనర్, తహసిల్దార్ ఫరూక్, స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధితో పాటు స్మశాన వాటికల అభివృద్ధి - ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధితో పాటు స్మశాన వాటిక లను మరింత అభివృద్ధి చేస్తామని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉంగుటూరు మండలంలో అక్కుపల్లి గోకవరం,గొల్లగూడెం,పందిరెడ్డిగూడెం, నీలద్రిపురం,యర్రమళ్ళ,చింతయగూడెం గ్రామాలలో ఉపాధి హామీ నిధులతో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో రుద్రభూమి (స్మశాన వాటిక అభివృద్ధి ) నిర్మాణ పనులకు పుట్టా మహేష్ కుమార్,ఎమ్మెల్యే పత్స మట్ల ధర్మరాజు అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి సమస్యను పరిష్కరిస్తాం :



## ట్రైకార్ చైర్మన్ బొరగం

**బుట్టాయగూడెం,మేజర్ న్యూస్:** ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ,తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బుసరాజు పల్లిలోని క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి సమస్యలను శ్రీనివాస్ కు మొరపెట్టుకున్నారు. సిసి రోడ్డు లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,గ్రావెల్ రోడ్డు,పెన్షన్‌లు వంటి సమస్యలపై వినతి పత్రాలు అందించారు. మొర పెట్టుకున్నారు. కొన్ని సమస్యలను వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. కొన్ని సమస్యలను త్వరలో పూర్తిగా పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ట్రైకార్ చైర్మన్ బొరగం మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు గద్దె అబ్బులు,పసుమర్తి భీమేశ్వరరావు, మనేల్ని బాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉపయోగపడిన పిఎం పరీక్ష డే చర్చా కార్యక్రమం



**భీమడోలు ,మేజర్ న్యూస్ :** పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల పరీక్ష భయాలను తొలగించడంతో పాటు, చక్కగా పరీక్షలను రాయటానికి, ప్రధాన మంత్రి నిర్వహించిన పరీక్షా డే చర్చా కార్యక్రమం దోహదపడుతుందని, మండల విద్యాధికారి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని పలు పాఠశాలను సందర్శించారు. దీనిలో భాగంగా భీమడోలు హై స్కూల్ లో నిర్వహించిన పరీక్షా డే చర్చ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాతూరు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. వివిధ అంశాలను పరిశీలించారు. పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.ఈ నెల 9వ నుంచి ప్రారంభమయ్యే ఫార్మేటివ్ అసెస్మెంట్‌పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులు చేయాలని,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రఘునాథరాజు, సహాయ ఉపాధ్యాయులు మండే సుధాకర్‌లను కోరారు.పాఠశాల పరిధిలో ఐదు సంవత్సరాలు నిండినచిన్నారులను గుర్తించి వారిని ముందస్తుగానే. పాఠశాలలో చేరే విధంగా ప్రోత్సహించాలని కోరారు. అనంతరం చెట్టున్న పాడు గ్రామంలో గల పాఠశాలను సందర్శించారు.

## మోహన్ బాబు యూనివర్సిటీపై చర్యలు తీసుకోవాలి



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక గాంధీ బొమ్మల సెంటర్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ మానవహారం నిర్వహించారు ,మోహన్ బాబు యూనివర్సిటీ లోజరుగుతున్న అవకతవకలపై ప్రశ్నించడానికి వెళ్లిన అన్నమయ్య జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు అక్బర్,వినోద్ లను బౌన్సర్లు చేత కిడ్నాప్ జరిగిన సంఘటనపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు, కిడ్నాప్ చేసిన వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వం న్యాయం చేయాలి లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేస్తామని హెచ్చరించారు, మానవహారంగా ఏర్పడి మోహన్ బాబు దిష్టిబొమ్మను దహనం చేశారు, విద్యార్థులకు చెందవలసిన ఫీజు రియంబర్స్మెంట్ ను తన సొంత నీ కి వాడుకుని విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయాలని దుర్బుద్ధితో మోహన్ బాబు విద్యాసంస్థలు నడుపుతున్నాడని ఆందోళన చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా పట్టణ శాఖ నాయకులు పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు,

## నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమావేశం

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం పట్టణ, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని నాయకులు, కార్యకర్తల గుర్తింపు కోసం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక రాష్ట్ర నాయకులు జెట్టి గురునాథరావు కార్యాలయం వద్ద విస్తృత సమావేశం జరగనుందని పట్టణ,మండల అధ్యక్షులు కర్పూరం గవరయ్య గుప్తా, ఓరుగంటి నాగేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎఐ టెక్నాలజీని విద్యార్థులు అందిపుచ్చుకోవాలి



**– కృత్రిమ మేధ ప్రపంచ భవిష్యత్తును శాసించబోతోంది : ఎంపీ పుట్టా మహేష్**

**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** ఏఐ నైపుణ్యాలను నేర్చుకుని దేశంలో, రాష్ట్రంలో ఏలూరు విద్యార్థులు అందరికంటే ముందు ఉండాలనే ఉద్దేశంతో ఎఐ లాబ్స్ ఏర్పాటుపై దృష్టి పెట్టామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం ఉంగుటూరు నియోజకవర్గం నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎఐ కంప్యూటర్ ల్యాబ్ ను ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఏలూరు పార్లమెంటు నియోజకవర్గంలోని యువతకు విద్యతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే విధంగా కృత్రిమ మేధ నైపుణ్యాలు కల్పించాలనే లక్ష్యంతోఎఐ లాబ్స్ ను ప్రోత్సహిస్తున్నామన్నారు.విద్యార్థి దశలోనే యువతకు ఏఐ నైపుణ్యాలు అందించేందుకు ఏలూరు పార్లమెంట్ పరిధిలో 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు,4 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేయించే కార్యక్రమం చేపట్టామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.తాను చదువుకునే సమయంలో కంప్యూటర్ నేర్చుకున్నానని, ఇప్పటి విద్యార్థులు కంప్యూటర్‌తో పాటుఎఐ పరిజ్ఞానాన్ని పొందవలసిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో జాబ్ స్కిల్స్‌లో ఎఐ పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.టెక్నాలజీ, స్టార్టప్, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి అమరావతిలో ప్రారంభించబడిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సేవలను ఉపయోగించుకోవాలని ఎంపీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు,అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు,స్థానిక నేతలు,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నేహా భండారి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మోహన్ బాబు,విష్ణులను అరెస్టు చేయాలి : ఎస్ఎఫ్ఐ



**వాసవి పెనుగొండ,మేజర్ న్యూస్:** ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు అలీ అక్బర్, వినోద్ కుమార్ లను కిడ్నాప్ చేసి అక్రమంగా నిర్బంధించినందుకు రాష్ట్ర ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు పెనుగొండలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ప్రదర్శన చేసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకులు కేతా గోపాలన్ మాట్లాడుతూ రంగంపేటలోని మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసిన విషయాన్ని ఎవరికీ తెలియకుండా దాచాలనే ప్రయత్నంలో విద్యార్థులను సినీ పక్కిలో కిడ్నాప్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.వి.ఎస్. శర్మ మాట్లాడుతూ, మోహన్ బాబు, అతని కుమారుడు విష్ణులను వెంటనే అరెస్టు చేయాలని, మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేసి ప్రభుత్వమే యూనివర్సిటీని నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పార్క్ సెంటర్ నుండి ఎస్వికెపి అండ్ డాక్టర్ కె.ఎస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సెంటర్ వరకు నిరసన ప్రదర్శన చేసి ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి ఈశ్వర్ ,సిఐటియు నాయకులు ఎస్. వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్.కే. బాదుషా ,ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు షేక్ ఖలీఫ్, కే. సాయి, సిహెచ్. మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పత్రిక సూర్య



**బుట్టాయిగూడెం: మేజర్ న్యూస్:** సూర్య పత్రిక అంటే ప్రజల పత్రిక అని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బొరగం శ్రీనివాస్ అన్నారు.

మండలంలోని బుసరాజుపల్లిలోపార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆయన చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా బొరగంశ్రీనివాస్ మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం పోరాడే పత్రిక సూర్య అని ఆయన కొనియాడారు.వాస్తవాలను వెలికి తీసి అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వెళుతుందని ఆయన తెలియజేశారు. రానున్న రోజుల్లో సూర్య పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆయన పేర్కొన్నారు. ఆయనతోపాటు ఎస్సీ సెల్ నాయకులు మన్నెల్లి బాలు, తెలుగుదేశం పార్టీ నాయకులు పసుమర్తి భీమేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# పోలీసులు ఫైరింగ్ ప్రాక్టీస్‌తో వృత్తి నాణ్యత పెంచుకోవాలి





**– ఐజి జివిజి అశోక్ కుమార్,ఎస్పీ ప్రతిప్ శివ కిషోర్**

**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** పోలీసులు శారీరకంగా మానసికంగా ఎల్లప్పుడూ రెడీగా ఉండేందుకు ఫైరింగ్ ప్రాక్టీస్ తప్పనిసరిగా ఉపయోగించుకుని. వృత్తిపరంగా తమ నైపుణ్యాలు మరింతగా పెంచుకోవాలని ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తడికలపూడి ఫైరింగ్ రేంజ్‌లో వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఫైరింగ్ ప్రాక్టీస్ వల్ల పోలీసు సిబ్బందిలో ఆత్మ విశ్వాసం, నైపుణ్యం, అప్రమత్తత పెరుగుతాయని, అత్యవసర పరిస్థితుల్లో ఆయుధాల వినియోగంపై పూర్తి అవగాహన కలుగుతుందన్నారు. యాన్యువల్ క్రైమ్ మీటింగ్ పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏలూరు రేంజ్ ఐజీ జీవిజీ అశోక్ కుమార్, ఎస్పీ ప్రతాప్ శివకిషోర్, అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్. సూర్యచంద్రరావు, ట్రైనీ ఐపీఎస్ జయశర్మ, జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత, ఏఆర్ అడిషనల్ ఎస్పీ మునిరాజా, ఫైరింగ్ ప్రాక్టీస్‌లో జిల్లాలో అన్ని సబ్ డివిజనల్ పోలీసు అధికారులు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## బూత్ మేనేజ్మెంట్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి





**మంగళగిరి/ఏలూరు,మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుచున్న బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్‌లో జిల్లా టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి వివిధ శాఖల మంత్రులు, వివిధ జిల్లాల అధ్యక్షులు,వివిధ నియోజకవర్గాల శాసనసభ్యులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే బడేటి చంటి మేనేజ్మెంట్ నిర్వహణపై ప్రసంగించారు. పలు సూచనలు చేశారు.

## ఉపాధి హామీ చట్టాన్ని మార్చొద్దు



పోడూరు,మేజర్ న్యూస్: కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం స్ఫూర్తికే సమాధి కడుతుందని జాతిపిత మహాత్మా గాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని మార్చి ఆ పేరును తొలగించడం మతోన్మాద చర్యని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. బలరాం ఆగ్రహం వ్యక్తం చేశారు. పోడూరు మండలం పోడూరు గ్రామం కొత్తపేటలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వాల్ పోస్టర్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా వ్యవసాయ కార్మికులు, పేద రైతులకు ఊరట అందిస్తున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో వికసిత భారత్ గ్యారంటీ పర్ రోజ్ ఆజీవిక మిషన్ బిల్లు ప్రవేశ పెట్టడాన్ని కార్మికులు వ్యవసాయ కార్మికులు కార్మిక రైతు కౌలు రైతు సంఘాలు తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.పాత చట్టంలో కేంద్రం 9 శాతం నిధులు ఇచ్చేదని, కొత్త చట్టంలో కేంద్రం వాటాను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై 40 శాతం భారం మోపడం వల్ల నిధులు కొరత ఏర్పడి పనులు తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్,కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి శెట్టి రామాంజనేయులు, మండల కార్యదర్శిలు, పి మోహన్ రావు, పిల్లి ప్రసాద్, బండి రంగారావు,బొంతు శ్రీను, బూరాబత్తుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం



**పోడూరు, మేజర్ నన్యూస్:** పోడూరు మండలం రావిపాడులో శుక్రవారం పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాంభద్రరాజు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారుఓ రాష్ట్రంలో రైతుల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అటువంటి మంచి ప్రభుత్వాన్ని అంద రూ ఆశీర్వదించాలని పాలకొల్లు డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు పెనుమత్స రాంబద్ర రాజు అన్నారు. రావిపాడు గ్రామంలో రైతులకు రాజముద్రతో పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి నాయకులు, అధికారులు కలిసి 354 మందికి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలన రైతులపై కక్షపూరితంగా సాగిందని, కనీసం వ్యవసాయాన్ని, రైతులను పట్టించుకోలేదని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విప్పర్తి శారద, టీడీపీ మండల అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు, మండల సెక్రటరి శీలం శ్రీనివాసు, సర్పంచ్ రాజేంద్ర, గ్రామా కమిటి అధ్యక్షులు స్వర్ణ సింగ్, గ్రామా సెక్రటరి కండెల్లి శ్రీనివాస్, కన్వినేర్ సిద్దని మోక్ష గణపతి, కుక్కల మునీంద్ర రావు, పళ్ళెం వెంకటేశ్వరరావు, గుత్తుల నాగరాజు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.